

# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## సోషల్ మీడియా ప్లాట్ ఫ్లామ్ ద్వారా అభ్యంతరకరమైన సందేశాలు ప్రసారం చేసే వారిపై ప్రత్యేక నిఘా : సీపీ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమ నిబంధనలు ఉల్లంఘించేలా పోలింగ్‌కు 48 గంటల ముందు ఎన్నిల ప్రక్రియను దెబ్బతీసేలా ఎవరైనా రాజకీయ ఉద్దేశంతో కూడిన బల్క్ ఎస్ఎంఎస్‌లు, సోషల్ మీడియా ప్లాట్ ఫ్లామ్ దా ్వరా అభ్యంతరకరమైన సందేశాలు ప్రసారం చేసే వారిపై జిల్లాలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సీపీ శ్వేత తెలిపారు. శు క్రవారం అమె మాట్లాడుతూ రాజకీయ ఉద్దేశంతో కూడిన బల్క్ ఎస్ఎంఎస్‌లు పంపించిన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌పై అభ్యంతరమైన పోస్టులు పెట్టే వారి వివరాలను వెంటనే సిద్దిపేట కమీషనరేట్ స్పెషల్ బ్రాంబ్ కంట్రోల్ రూం నంబర్ 8712667306 లేదా పోలీసు కమీషనరేట్ రూమ్ నంబర్ 8712667100 సమాచారం అందించాలన్నారు. జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛగా శాంతియుతంగా జిల్లా యంత్రాంగం సమిష్టి సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా అదనపు ఎన్నికల అధికారి వెంకటేశ్వర్లు



పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**మెదక్ అర్బన్, నవంబర్24 ప్రభాతవార్త:** సాధారణ ఎన్నికలు 2023 నియమావళి అమలులో భాగంగా శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జిల్లా అదనపు ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. వేలుకు సిరా చుక్క చూపిస్తూ ప్రజలంతా తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలన్నారు. మెతుకు సీమలో 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని, నవంబర్ 30న ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లి స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.



మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కుల సంఘాల నాయకులు

## బిఆర్ఎస్‌లో చేరిన వివిధ కుల సంఘాల నాయకులు

**గజ్వేల్, నవంబర్ 24 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన వివిధ కుల సంఘాల నాయకులు, యువకులు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పండరి రవీందర్‌రావు, గ్రామానికి చెందిన మహ్మద్ అజీంల ఆధ్వర్యంలో మంత్రి హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు పార్టీలోకి వచ్చిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. రోజురోజుకు బిఆర్ఎస్ పార్టీలో చేరికలు అధికమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కుక్కల యాదగిరి, తలారి రమేష్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొడిత్యాల భాస్కర్, ఎంపిటిసి అరిగె అశోక్, మండల రైతుబంధు సమితి సభ్యుడు రాజాగౌడ్, పండరి వేణు, మనోహర్‌రావు, వెంకటయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు ఎనకపల్లి వెంకటేష్, తలారి రవి, మండల యూత్ కార్యదర్శి నారాయణ, దొడ్డి ముఖేష్, చేబర్తి శేఖర్, తుప్పతి మల్లికార్జున్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 108 సిబ్బందికి నేషనల్ సేవియర్ అవార్డు అందజేత



అవార్డు అందుకుంటున్న దృశ్యం

**చిన్నకోడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త:** అపద సమయంలో సమాచారం అందగానే ప్రాణాలను రక్షించే అపద్బాంధవుడు 108 సిబ్బంది ఎంతటి విపత్కర పరిస్థితులలోనైనా తమ ప్రాణాలను పనంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడే 108 సిబ్బంది అందించే సేవలను గుర్తించి నేషనల్ సేవియర్ అవార్డును అందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ఏప్రిల్ 5న రంగనాయకసాగర్‌లో పనులు చేసుకునే ప్రేమ్‌నాథ్ యాదవ్ దంపతుల కుమార్తె సబ్బులక్ష్మీకి స్నానం చేపిస్తున్న సమయంలో నీళ్లు మింగి అపస్మారక స్థితికి చేరుకోగా స్థానికులు 108కు సమాచారం అందించారు. దీంతో వెంటనే 108 సిబ్బంది ఈఎంటి అశోక్, పైలట్ వెంకట్‌లు ఘటనా స్థలానికి చేరుకొని అపస్మారక స్థితిలో ఉన్న పసికందుకు సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించారు. అపద సమయంలో వెంటనే స్పందించి ప్రాణాలను రక్షించిన అశోక్, వెంకట్‌లకు నేషనల్ అవార్డును ప్రకటించగా జీవీకే సంస్థ చైర్మన్, జీవీకే కృష్ణరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అవార్డును అందుకున్నారు. తమ చేసిన సేవలకు అవార్డు అందించడం సంతోషంగా ఉందని అశోక్, వెంకట్‌లు తెలిపారు.

## పోలింగ్ నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించాలి

### మైక్రో అబ్జర్వర్లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్




మైక్రో అబ్జర్వర్‌లకు సూచనలు చేస్తున్న కలెక్టర్ డాక్టర్ శరత్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబరు 24, ప్రభాతవార్త:** శాసన సభ ఎన్నికలను పురష్కరించుకుని ఓటింగ్ ప్రక్రీయకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోన కలెక్టరేట్ ఆడిటోరియంలో మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ జిల్లాలోని 5 అసెంబ్లి నియోజకవర్గాలలో పోలింగ్ సరళిని సూక్ష్మ స్థాయిలో పరిశీలించడమే మైక్రో అబ్జర్వర్ల పని అన్నారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు దీపక్ సింగ్లా, పవన్ కుమార్, నజీమ్ జూఖాన్‌లు శిక్షణకు హాజరైన మైక్రో అబర్వార్లకు పలు సూచనలు, సలహాలు అందచేశారు. మైక్రో అబర్వార్లను ఎన్నికల నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. పోలింగ్‌కు సంబంధించి ప్రతి అంశంపై మైక్రో అబ్జర్వార్లకు స్పష్టమైన అవగాహన కల్గి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల జనరల్ అబ్జర్వర్లు, డిఆర్ఓ నగేష్, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్ కృష్ణకుమార్, మైక్రో అబ్జర్వర్లు తదితరులు ఉన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్న 1875 మంది ప్రభుత్వ ఉద్యోగులు

### జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్‌జీవాన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎన్నికల పోలింగ్ విధులను నిర్వహిస్తూ జిల్లాలోని 4 నియోజవర్గాల పరిధిలో ఓటు హక్కును కలిగి ఉన్న 1875 మంది ప్రభుత్వ ఉదో ్యగులు ఈనెల 23 సాయంత్రం వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ తెలిపారు. అలాగే జిల్లాలో ఓటు ఉండి ఇతర జిల్లాలలో విధులు నిర్వహిస్తున్న 2101 మంది ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా ఎన్నికల అధికారి ద్వారా వారు పని చేస్తున్న జిల్ల కలెక్టర్లకు పోస్టల్ బ్యాలెట్స్‌ను పంపించామని తెలిపారు. అలాగే సిద్దిపేట జిల్లాలో ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులుగా ఎన్నికల విధులు నిర్వహిస్తూ ఇతర జిల్లాలో ఓటును కలిగి ఉండి పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉదో ్యగులు శనివారం సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయంలో ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

# మీ ఇంటి బిడ్డను ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తా



గవ్వలపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**తెలంగాణ గతంలో ఎట్లుండే.. నేడు ఎట్లుంది**
**అభివృద్ధి కొనసాగించడానికి**
**మరోసారి పట్టం కట్టండి**
**పతిపక్షాల మాటలు నమ్మొద్దు**
**మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి**

**చిన్నశంకరంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త:** మెదక్ మరింతగా అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కారు గుర్తుకు ఓటేసి మరోసారి గెలిపించాలని మెదక్ శాసనసభ సభ్యురాలు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు మండల పరిధిలోని ప్యాటగడ్డ, నడిమితండా, ధర్మతండా, జంగరాయి తండా, ధర్పల్లి, అగ్రహారం, గవ్వలపల్లి, గెరిల్లా తండా, కొర్విపల్లి గ్రామాలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మరింత సేవ చేసేందుకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలకు, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు రావాలంటే మరొకసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. సౌభాగ్యలక్ష్మీ పథకం ద్వారా 3వేల రుపాయలు ప్రతి నెల నేరుగా బ్యాంకు ఖాతాలలోకి జమ చేస్తామన్నారు. వికలాంగుల పెన్షన్‌లను, అలాగే ఆసరా పెన్షన్లను దశలవారిగా పెంచుతామన్నారు. గత తోమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కోతల్లేని విద్యుత్తు, కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్, మిషన్ భగీరథ కింద ఇంటింటి నీరు, ఎవరైన రైతు చనిపోతే వారికి 5 లక్షల భీమా ఇస్తున్న ఎకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి కేసీఆర్ భీమా కింద ఐదు లక్షలు, 400లకే వంట గ్యాస్‌లు అందిస్తామన్నారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాక కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి చూపించిన కేసీఆర్ తెలంగాణను అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలిపారన్నారు. మెదక్ నియోజకవర్గంలో పేదల బ్రతుకులు మారాలంటే మరోకసారి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో వచ్చే కాంగ్రెస్, బిజెపిల కల్లబోల్లి మాటలు నమ్మి వారికి ఓటు వేస్తే కారు చికట్లే అన్న నిజాన్ని గ్రహించాలన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను మరింతగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం గ్రామ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సభ్యురాలు పట్లోరి మాదవి, బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎకే గంగాధర్‌రావు, వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, ఎంపీటీసీలు శివకుమార్, ప్రసాద్‌గౌడ్, జయమ్మ, జిల్లా నాయకులు పోతరాజు రమణ, ఉదయ్, సుధాకర్, హెమ వెంకట్, సత్యనారాయణ, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు, నాయకులు తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

## దేశంలోనే తెలంగాణను నంబర్‌వన్ స్థానంలో నిలబెట్టిన ఘనత సిఎం కెసిఆర్‌దే

### బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఓడితల సతీష్‌కుమార్

**కొహెడ, నవంబర్ 24, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ సర్కారు రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాలలో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెట్టారని హుస్నాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఓడితల సతీష్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కూరెల్ల గ్రామంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో అయన పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా తనను మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కూరెల్లే గ్రామ ప్రజల స్పందన చూస్తుంటే హుస్నాబాద్ నుంచి తాను హ్యాట్రిక్ సాధించడం ఖాయమని తెలిపోయిందన్నారు. బిఆర్ఎస్ సర్కారు రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, రైతు బంధు, రైతు బీమా, అసరా పెన్షన్లు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలలో నంబర్ వన్‌గా తెలంగాణ నిలిచిందన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మొద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు 3 గంటల కరెంటే ఇస్తామంటున్నారని.. మూడు గంటల కరెంటు కావాలో 24 గంటల కరెంటు కావాలో మీరు నిర్ణయించుకోవాలన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే రూ. 4 వందలకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందన్నారు. అంతకు ముందుకు సతీష్‌కుమార్‌కు గ్రామస్తులు డప్పు చప్పుళ్లు, మంగళహారతులు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు కీర్తి, రాజిరెడ్డి, దేవేందర్‌రావు, రమేష్, బాలరాజు, మహేందర్, లావుడ్య, ధర్మయ్య, తిరుపతి, మల్లయ్య, రేణుకకొమురయ్య, మంజుల రాజు, స్రవంతి రమేష్, రాంచంద్రం పాల్గొన్నారు.

# కర్ణాటకలో అమలు కాని హామీలు తెలంగాణలో ఆరు హామీలు అమలయ్యేనా?

## తెలంగాణ సంక్షేమ పథకాలు చూసి ఖార్గే నేర్చుకోవాలి : మంత్రి హరీష్‌రావు



నారాయణఖేడ్‌లో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**నారాయణఖేడ్, మనూరు, నవంబర్ 24 ప్రభాతవార్త:** కర్ణాటక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు, తెలంగాణ రాష్ట్రంలో ఆరు హామీలు ఏలా నేరవేరుస్తారని అని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రశ్నించారు. శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలోని రహమాన్ ఫంక్షన్ హాల్ నుంచి శివాజీచౌక్, బసవేశ్వర్, రాజీవ్‌చౌక్ వరకు నిర్వహించిన రోడ్‌షో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గానికి పక్కనే ఉన్న మనూరు, నాగల్‌గిద్దా, కంగ్టి మండలాలకు సరిహద్దులోనే ఉన్న కర్ణాటకలో రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మూడు గంటల విద్యుత్ కూడా సక్రమంగా ఇవ్వడం లేదని అక్కడ ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖార్గే గ్రామంలో తాగునీరు కూడా సక్రమంగా దొరకడం లేదని మంత్రి విమర్శించారు. కర్ణాటక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం పాలన ఏ విధంగా ఉందో తెలంగాణ ప్రజలకు అంత తెలుసునని మంత్రి పేర్కొన్నారు. ఏఐసీసీ అధ్య క్షులు మల్లిఖార్జున ఖార్గే తెలంగాణ ఎన్నికల ప్రచారంలో మాట్లాడటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు. తెలంగాణ అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో మరి ఎక్కడ లేవని మంత్రి కొనియాడారు. తమ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌తో పాటు రైతులకు ఎకరాకు రూ.10 వేల నుంచి 16 వేల వరకు పెంచడంతో పాటు రూ.2 వేల పెన్షన్‌ను రూ.5వేల వరకు పెంచడం జరుగు తుందన్నారు. రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న దొడ్డు బియానికి బదులుగా సోన మనూరి సన్న బియ్యం అందిస్తామన్నారు. ఇదే కాకుండా బిఆర్ఎస్ ప్రభు త్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తామన్నారు. నారాయ ణఖేడ్‌లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎం.భూపాల్‌రెడ్డికి ప్రజా ఆధరణ చూస్తే 50 వేల మేజార్టీతో గెలుపొందుతున్నారని ఆయన పేరొన్కన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీపా టిల్, నారాయణఖేడ్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. భూపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాఘోత్తం, మాజీ ఎమ్మెల్యే ఎం. విజయపాల్‌రెడ్డి, ఎం.రోషన్‌రెడ్డి, శ్రేయరెడ్డి, మున్సి పల్ చైర్మన్ రుబినా నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, ఎ.ఎం.సీ. వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, జడ్పీటీసీలు లక్ష్మి బాయి రవీందర్‌నాయక్, రాజునాయక్, నర్సింహరెడ్డి, రాఘవరెడ్డి, ఎంపీపీలు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్, ఆయా మం డలాల పార్టీ అధ్యక్షులు పరమేశ్వర్, విఠల్‌రావుపాటి ల్, గంగారం, సర్పంచ్‌లు శివాజీరావుపాటిల్, నాగప్ప మాలిప టేల్, రాజేందర్‌రావు, ఎంపీటీసీ రాజశేఖర్‌రెడ్డి, సత్యపా ల్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, నాయ కులు శివశంకర్, నారాయణఖేడ్ తాలుకా బిఆర్ఎస్ వి నాయకులు అంజాగౌడ్ , అరుణ్‌రాజ్ పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నాం

**ఎన్నికల సమయంలో వచ్చిపోయే నాయకుల మాయ మాటలు నమ్మొద్దు**
**చిన్నకోడూరు భారీ బహిరంగ సభలో జడ్పీ చైర్మన్ రోజాశర్మ**

**చిన్నకోడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త :** సిద్దిపేట నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తన్నీరు హరీష్‌రావుకు లక్ష 50 వేల మెజార్టీని అందించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కంకణబద్దులై ముందుకు సాగి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచుదామని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం చిన్నకోడూరు మండల కేంద్రంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో అమె పాల్గొని మాట్లాడారు. గతంలో అరు సార్లు మంత్రి హరీష్‌రావుకు మంచి మెజార్టీని అందించామని ఏడో సారి బరిలోకి దిగిన మంత్రి హరీష్‌రావుకు ఈనెల 30న జరిగే పోలింగ్‌లో అదే తరహాలో మెజార్టీని అందిద్దామన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవతో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమమంలో చిన్నకోడూరు మండలం మంత్రి ప్రత్యేక చొరవతో ముందు వరసలో ఉందన్నారు. ఎంపిపి కూర మాణిక్యరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వచ్చే పోయే వివిధ రాజకీయ పార్టీల నాయకుల మాయ మాటలు నిమ్మ మోసపొవద్దన్నారు. అందరికి అందుబాటులో ఉంటూ ప్రతినిత్యం ప్రజా సేవయే లక్ష్యంగా పని చేస్తున్న మంత్రి హరీష్‌రావు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. మంత్రి హరీష్‌రావుకు సారి లక్ష 50 వేల మెజార్టీని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు. రాష్ట్రంలో తిరిగి బిఆర్ఎస్ మూడో సారి అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు.

ప్రజాసంక్షేమం, అభివృద్ధియే లక్ష్యంగా ముందుకు సాగిన బిఆర్ఎస్‌కు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాక్రిష్ణశర్మ, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ తదితరులు మాట్లా డారు. ఈ సందర్భంగా బిజెపికి చెందిన పలువురు నాయకులు అ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బిఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, ఎంపిటిసిలు ఇట్టబోయిన శ్రీనివాస్, పానుగంటి శారదరమేష్, షాదక్, బంక పోచయ ్య, తాళ్లపల్లి శ్రీని వాస్‌గౌడ్, మండల పరిధిలోని అయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజ లు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, పాల్గొన్న ప్రజలు

## బీసీలు ఏకమైతేనే రాజ్యాధికారం సాధ్యం

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వ్యక్తి ప్రధాని మోడీ

### జాతీయ బీసీ కమిషన్ వైస్ చైర్మన్ లోకేష్‌కుమార్ ప్రజాపతి




మాట్లాడుతున్న లోకేష్‌కుమార్ ప్రజాపతి

**మెదక్ అర్బన్, నవంబర్24 ప్రభాతవార్త:** బీసీలు ఏకమైతేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని జాతీయ బీసీ కమిషన్ వైస్ చైర్మన్ డాక్టర్ లోకేష్‌కుమార్ ప్రజాపతి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మాయా గార్డెన్‌లో శుక్రవారం బీసీ కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలో 60 శాతం పైగా బీసీ జనాభా ఉన్న రాజకీయ పార్టీలు బీసీ సామాజిక వర్గాలను పూర్తిగా విస్మరించాయని చెప్పారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో బీసీ కమీషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పించలేదని, బీజేపీ అధికారంలోకి వచ్చాక జాతీయ వెనుకబడిన తరగతుల కమీషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పించిందన్నారు. దళితుడిని సీఎం చేస్తానన్న కేసీఆర్ మాట తప్పారని, దీనిపై బీసీ సమాజం ఆలోచించాలన్నారు. బీజేపీకి ఒక్కసారి అవకాశం కల్పిస్తే బీసీలు అభివృద్ధి చెందుతారని చెప్పారు. ఏ ఆయశాల కోసం తెలంగాణ సాధించుకున్నామో అవి నెరవేరలేదని, బీసీలు ఐక్యంగా తమ ఓటు హక్కుతో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలన్నారు. ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు, హర్యానా మేయర్ మదన్ చౌహాన్, బీసీ సంఘాల మహిళ రాష్ట్ర నాయకురాలు ఆకుల విజయ, నాగపరిమిల, వివిధ బీసీ కుల సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు బెండె వీణ, మంజుల, మాయ శంకర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం అన్నివర్గాలకు అన్యాయమే..

### బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు

**దుబ్బాక, నవంబర్ 24, ప్రభాతవార్త :** తాను ఉప ఎన్నికలో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాతనే దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో ముందుకు సాగిందని బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. మండల పరిధిలోని పోతారంలో అయన శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించి మాట్లాడారు. మరోసారి అవకాశం ఇస్తే దుబ్బాకను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడంతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానని తెలిపారు. సిఎం కెసిఆర్ స్వంత గ్రామంలో దళితులకు రూ. 10 లక్షల చొప్పున వచ్చాయి కానీ పోతారంలో ఒక్కరికీ కూడా దళితబంధు ఎందుకు రాలేదన్నారు. బిఆర్ఎస్ సర్కారు అధికారంలో ఉన్నంత కాలం అన్ని వర్గాలకు అన్యాయమే చేసిందన్నారు. బిఆర్ఎస్ నాయకులు మాయ మాటలు నమ్మి మోసపొవొద్దన్నారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రఘునందన్‌రావు

# జోరువానలోనూ కొనసాగిన జగదీశ్వర్‌గౌడ్ ప్రచారం

## మార్పు కోరుకుంటున్న తెలంగాణ ప్రజలు: శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్


కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న శేరిలింగంపల్లి అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 24 ప్రభాతవార్త : తెలంగాణ ప్రజలు నేడు మార్పు కోరుకుంటున్నారని, అవినీతిలో కూరుకుపోయిన ప్రభుత్వాన్ని సాగనంపేందుకు సిద్ధమయ్యారని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. అవినీతిరహిత, నీతివంతమైన పాలన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో జగదీశ్వర్‌గౌడ్ పర్యటించగా, జోరువానలోనూ కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఆదిత్యనగర్, సుభాస్ చంద్రబోస్ నగర్ కాలనీల్లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీలో బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జగదీశ్వర్‌గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై పార్టీలో చేరిన వారిని కండువాలతో ఆహ్వానించారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని స్థానికులను అభ్యర్థించారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్‌నగర్, మయూరినగర్, మియాపూర్ గ్రామం, నడిగడ్డ తాండా తదితర ప్రాంతాల్లో బైక్ ర్యాలీ, ఆటో ర్యాలీలతో రోడ్‌షో నిర్వహించారు. సాయంత్రం చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముమ్మర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు నేడు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు సిద్ధమయ్యా రని, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి, సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ముఖ్యంగా శేరిలింగంపల్లిలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ప్రజా స్పందనను చూస్తే ఇప్పటికే కాంగ్రెస్ విజయం ఖాయమైందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపితోనే సుస్థిర, సమర్థవంతమైన పాలన సాధ్యం

- రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి
- తోకల రోడ్‌షోతో జనసంద్రమైన హైదర్షాకోట్ గ్రామం


గండిపేట మండలం హైదర్షాకోట్‌లో సభా వేదికపై నుంచి ప్రసంగిస్తున్న రాజేంద్రనగర్ బిజెపి అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి

నార్సింగి, నవంబర్ 24 ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీతోనే సుస్థిర, సమర్థవంతమైన పరిపాలన సాధ్యపడుతుందని ఆ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గండిపేట్ మండల పరిధిలోని హైదర్షాకోట్‌లో పర్మేష్ హోటల్ నుంచి కేంద్రీయ విహార్ వరకు భారీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ రోడ్‌షోకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. రోడ్డుపై ఎటు చూసినా బీజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులే కనిపించారు. సభా వేదికపై నుంచి అభిమానులను ఉద్దేశించి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల ప్రధాని మోడీ పాలనతో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదిగిందన్నారు. ఏ రంగంలో చూసినా భారతదేశం అగ్రదేశాలకు ధీటైన పోటీనిస్తుందన్నారు. పాకిస్థాన్ ఎక్కడ బాంబులు వేస్తుందోనని భయపడే స్థాయి నుంచి మనం ఎక్కడ దాడి చేస్తామో అని ఆదేశం వణికిపోయే స్థాయికి దేశంను భద్రత పరంగా పటిష్టం చేశారన్నారు. అలాంటి సుస్థిరమైన పాలనను రాజేంద్రనగర్‌లో తీసుకు వచ్చేందుకు బిజెపిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**రాజేంద్రనగర్‌లో :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బిజెపిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రకటించారు. ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలు, స్టిక్కర్లను తోకల శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. బుద్వేల్ నుంచి 100.మంది బిజెపిలో చేరారు. వీరందరికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నేతలు వనం నర్సిహ్మా, మద్దిలేటిలు మాట్లాడుతూ బిజెపి గెలిస్తేనే మా మూడు దశాబ్దాల వర్గీకరణ కల నెరవేరుతుందన్నారు. బిజెపి గెలుపు కోసం రేయింబవళ్లు కష్టపడతామని, ఇంటింటికి తిరిగి కమలంకు ఓట్లేయిస్తామని పేర్కొన్నారు. ప్రతీ దళిత గడపకు వెళ్లి మన బిడ్డలకు బంగారు భవిష్యత్తు రావాలంటే బిజెపికి అండగా నిలవాలని కోరుతామని, మాదిగలందరిని చైతన్యవంతులను చేస్తామని ప్రకటించారు. బిజెపితోనే మాదిగల రిజర్వేషన్ల అంశం పరిష్కారమవుతుందన్న ప్రగాడ విశ్వాసం మాదిగల్లో బలంగా ఉందన్నారు. మందకృష్ణ మాదిగ ఏ ఆదేశం ఇచ్చినా అందుకు వందశాతం కట్టుబడి మేమంతా పని చేస్తామని, రాజేంద్రనగర్‌లో బిజెపిని గెలిపించుకొని తీరుతామని స్పష్టం చేశారు.


లాలాపేట్‌లో మహిళలతో మాట్లాడుతున్న అభ్యర్థి పద్మారావుగౌడ్

## తార్నాక డివిజన్‌ను కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి చేశాను : పద్మారావుగౌడ్

తార్నాక, నవంబర్ 24 ప్రభాతవార్త: తార్నాక డివిజన్‌ను కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి చేశానని అభివృద్ధికి ప్రజలు పట్టం కడుతారని బీఆర్ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన లాలాపేట్‌లో మాట్లాడుతూ లాలాపేట్‌లో రోడ్డు విస్తరణ పనులు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, రిజర్వాయర్ల నిర్మాణంతో పాటు మున్సిపల్ గ్రౌండ్‌లో మల్టిపర్పస్ హాల్‌ను నిర్మిస్తున్నామని చెప్పారు. ఎంతో మందికి సీఎంఆర్ఎఫ్, శాదీ ముభారఖ్, కళ్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలు, దళిత బందు, బీసీ బంధు వచ్చేవిదంగా చూశానని చెప్పారు. ప్రజలు తప్పకుండా బీఆర్ఎస్‌ను గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు గౌడ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన టిటిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీ మద్దూరి సాయి తులసి


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న వివేకానంద

పేట్ బషీరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త : ఎన్నికల ప్రచారంలో భాగంగా 129 సూరారం డివిజన్‌లోని పలు కాలనీలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద సమక్షంలో టిటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మద్దూరి సాయి తులసి తన పదవికి రాజీనామ చేసి శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి వివేకానంద మాట్లాడుతూ అభివృద్ధిలో అందరి మద్దతు ఉంటే మన ప్రాంతాన్ని శరవేగంగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, జి.హేమలత సురేష్‌రెడ్డి, ఫిషరీస్ కో ఆపరేటివ్ మేడ్చల్ జిల్లా చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, సీనియర్ నాయకులు ఎంఎస్.వాసు, వారాల వినోద్, కల్పన, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డికి సొసైటీ వాసుల మద్దతు


సమావేశంలో మాట్లాడుతున్న హన్మంత్‌రెడ్డి

కొంపల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొంపల్లి గార్డెన్ సొసైటీ అపార్ట్‌మెంట్స్ వారి విజ్ఞప్తి మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్‌రెడ్డి హాజరై, వారు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రద్ధగా విని రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలు అన్నింటినీ తాను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో వారు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోత్స్నశివారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రశాంత్ గౌడ్, సురేందర్‌రెడ్డి, షిరాజ్ హాజియాని గార్డెన్ హౌసింగ్ సొసైటీ కన్వీనర్, కరీం అజనీ ప్రెసిడెంట్ కౌన్సిల్ ఫర్ సెకబాద్, అమీన్ రౌజానీ కో కన్వీనర్ జిహెచ్ఎస్, హుస్సేన్ మర్చంట్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీలతో పాటు 2000 మంది అపార్ట్‌మెంట్ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే తమ కార్యకర్తలపైన దాడులు: కోట నీలిమ

బేగంపేట నవంబరు 24,ప్రభాతవార్త : ఓటమి భయంతోనే బీ ఆర్ ఎస్ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నారని,తాము ఎవరికీ భయపడేది లేదని,కార్యకర్తలకు అండగా నిలబడతామని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ అన్నారు.శుక్రవారం బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ మసీదు వద్ద తమ ప్రచారాన్ని అడ్డుకుని తమపై దాడులకు దిగారని,అన్నారు.దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని బేగంపేట పోలీస్‌స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేసామన్నారు.అందరి అనురాగం,ఆప్యాయతలు గెల్చుకుని సనత్‌నగర్ నుంచి తప్పకుండా తాము గెలుస్తానే ధీమాను ఆమె వ్యక్తం చేసారు.

## బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నార్సింగి, నవంబర్ 24 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగులపల్లి, ఖానాపూర్ ప్రాంతాలలో చైర్ పర్సన్ రేఖ యాదగిరి, ఖానాపూర్‌లో మాజీ సర్పంచ్‌లు మల్లేష్ ముదిరాజ్, ఆర్.నర్సిహ్మలు, నార్సింగిలో వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, మంచిరేవులలో ప్రవీణ్ యాదవ్, పి.రమేష్, కోకాపేట్‌లో శివారెడ్డి, గండిపేటలో సునీత గణేష్, విజేత ప్రశాంత్ యాదవ్‌లు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్, ప్రశాంత్ యాదవ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు అశోక్ ఆయదవ్ తన ప్రచారంలో భాగంగా మమ్ములను వ్యక్తిగతంగా అసభ్య పదజాలంతో విమర్శించారని, వెంటనే ఆయన బేషరుతుగా మాకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయంగా విమర్శలు చేయడం, తమ పార్టీకే ఓట్లు వేయాలని కోరాలని, ఇలా వ్యక్తిగతంగా, అసభ్య పదజాలంతో విమర్శించడం సిగ్గుచేటని, ఇలాంటి నేతలకు గండిపేట ప్రజలు ఓట్ల రూపంలో తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు.

# పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ చట్టం చేయాలి

## మాదిగ మేధావుల ఫోరం సదస్సు తీర్మాణం


బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో మాదిగ మేధావుల ఫోరం సదస్సులో ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమా శ్రీనివాస్ తదితరులు

చిక్కడపల్లి, నవంబరు 24 ప్రభాతవార్త: పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ చట్టం చేయాలని మాదిగ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఎస్సీల వర్గీకరణ-పరిష్కారల మార్గాలు' అనే అంశంపై నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఫోరం అధినేత డాక్టర్ చీమా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సదస్సులో పలు తీర్మాణాలను ఆమోదించారు. మాదిగ దండోరా ఉద్యమం ఎవరో ఒక్కరి ఉద్యమం కాదని, ప్రతి మాదిగ, మాదిగ ఉపకులాలది అని, ఈ ఉద్యమం గత 30 సంవత్సరాలు అనేక మంది తమ జీవితాలను ఫణ్ణంగా పెట్టి చేశారని, ఈ ఉద్యమాన్ని ఏదో ఒక పార్టీకి తాకట్టు పెడతామంటే కోటి మంది మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమేనని పేర్కొంది. వర్గీకరణ కోసం కమిటీ మోదీ వేస్తామనటం మరోసారి మోసం చేయటమేనని, 10 సంవత్సరాలుగా అధికారంలో ఉంటూ అనేక చట్టాలను రాత్రికి రాత్రికి చేసిన మోదీ 10 సంవత్సరాల తర్వాత కమిటీ వేస్తామనడం హాస్యాస్పదమని వివరించింది. 2014 సంవత్సరంలో అధికారంలోకి వస్తే 100రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన మోదీ 10 సంవత్సరాలు కూడా చేయకుండా కేవలం ఎన్నికల ముందు కమిటీ వేస్తామనడం ఎంతవరకు నమ్మదగినదో మాదిగలు ఆలోచించాలని విజ్ఞప్తి చేసింది. రాబోయే తరాలు అసమానతలు లేని సమాజం కోసం పనిచేసే ఉద్యమం అని, అటువంటి ఉద్యమం చేస్తున్న మాది సమాజం 'మనువాదభావజాల పార్టీలు'కు మద్దతుగా ఎట్టిపరిస్థితుల్లో మనువాద భావజాలాన్ని నిర్మూలించాలంటే మనువాద పార్టీలకు మద్దతు ఇవ్వొద్దని మాదిగ సమాజానికి పిలుపునిచ్చింది. ఈసమావేశంలో ఫోరం ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ నతానియేలు, గౌరవ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి పాల్గొన్నారు.

## దేశంలో ఉన్న వనరులను సద్వినియోగం చేస్తే ప్రపంచంలో మనదే సంపన్నదేశం

సైఫాబాద్, నవంబరు 24 ప్రభాతవార్త: భారతదేశంలో ఉన్నన్ని వనరులు ప్రపంచంలో మరెక్కడ లేవని, ఈ వనరులు సద్వినియోగం చేసుకోవడంలో కే ంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం చెందాయని మహేశ్వరం, ఎల్‌బి నగర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇండిపెండెంట్ అభ్యర్థి, ప్రముఖ నేషనల్ హైవే ఇంజనీర్ ఈసరి సూర్యప్రకాష్‌రెడ్డి చెప్పారు. మన దేశంలో ఉన్న వనరులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సద్వినియోగం చేస్తే ప్రపంచంలో సంపన్న దేశంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరాన్ని శక్తివంతమైన స్మార్ట్ సిటిగా మార్చాలని, ఇందుకు శ్రేయస్సు కోసం పౌరులందరూ సహకరించాలని, నగరంలో జీవన నాణ్యత, మౌలిక సదుపాయాలు, సేవలను మెరుగు పరిచే సమగ్ర కార్యక్రమాల సమితికి తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. హానికరమైన మత్తు పదార్థాల ను నిషేందించడం, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం తదితర కార్యక్రమాలను చేపడతామని ఆయన వివరించారు.

## బిసి జాబితా నుంచి తొలగించిన తూర్పు కాపులను తిరిగి చేర్చిన పార్టీలకే మద్దతు

సైఫాబాద్, నవంబర్ 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి జాబితా నుంచి తొలగించిన 26 కులాలను తిరిగి చేర్చుతామని స్పష్టమైన హామీ ఇచ్చిన పార్టీలకే అసెంబ్లీ ఎన్నికల్లో మద్దతు ఇస్తామని తెలంగాణ తూరు ్ప కాపు సంక్షేమ సంఘం ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జల్లు హేమసుందర్‌రావు, ప్రధాన కార్యదర్శి తుమరాడ శ్రీనివాసరావునాయుడు తదితరులు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుంచి తూర్పు కాపులు రిజర్వేషన్‌లు పొందుతున్నారని, 2014లో టిఆర్ఎస్ ప్రభుత్వం రాగానే బిసి జాబితాలో ఉన్న తమను అన్యాయంగా తొలగించిందని, దీంతో గత 9 సంవత్సరాల నుంచి విద్యార్థులు, యువత ఎంతో నష్టపోయారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమైనారని ఆందోళన వ్యక్తం చేశారు. తొలగించబడిన 26 కులాల్లోని ఓటర్లు రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది ఉన్నారని తమకు స్పష్టమైన హామీ ఇచ్చిన పార్టీకే ఎన్నిక ల్లో మద్దతు ఇస్తామన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో శనివారం మూసా పేటలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ఇందులో భవిషత్తు కార్యక్రమాన్ని రూపొందించడం జరుగుతుందన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన లక్ష్మీకాంత్ సునీల్

ముషీరాబాద్, నవంబర్ 24, ప్రభాతవార్త: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (ఎస్సీ మోర్చా) లక్ష్మీకాంత్ సునీల్ కాంగ్రెస్‌లో చేరారు. ఈమేరకు శుక్రవారం ఆయన ముషీరాబాద్‌లో విలేఖరులతో మాట్లాడుతూ 2007లో డాక్టర్ కే.లక్ష్మణ్ ఆహ్వానం మేరకు బీజేపీలో చేరిన తనకు పార్టీలో సరియైన గుర్తింపు లేకపోవటం వల్ల ఆ పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. 2007 నుండి బీజేపీ అభివృద్ధికై తాను ఎంతో కృషి చేశానని, పార్టీ ఏ పోరాటానికి పిలుపునిచ్చినా ముందుండి పోరాడేవాడినని గుర్తు చేశారు. బీజేపీలో తనకు సరియైన స్థానం కల్పించకుండా అనేక మంది అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే బీజేపీ సర్వ సభ్యత్వానికి రాజీనామా చేసి, రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని, ముషీరాబాద్‌లోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కార్తీక సమారాధన

చిక్కడపల్లి, నవంబరు 24ప్రభాతవార్త: ముషీరాబాద్ బ్రాహ్మణ సేవాసంఘం సమాఖ్య ఆధ్వర్యంలో బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం 25న గాంధీనగర్ ఎస్‌బిఐ కాలనీ శ్రీకంచికామకోటి పీఠం, హరిహర క్షేత్రం ఆవరణలో కార్తీక సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఆహ్వాన సంఘం అధ్యక్షురాలు జి.నిర్మలాదేవి, సభ్యులు ఎస్.రామకృష్ణ, ఓరుగంటి మోహన్‌రావు, కరణం సురేశ్, కె.నారాయణరావు, చిరువోలు మురళీకృష్ణ, వంగల వెంకటేశ్, చిరుబోలు లలితకుమారి, ఆకెళ్ళ రవికుమార్, చావలి విశ్వేశ్వరరావు, అయ్యగారి రామకృష్ణ వివరించారు. ఆకెళ్ళ రాఘవేంద్ర అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మాజీమంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు, రిటైర్డ్ డిఎఫ్ఓ సురేశ్‌చంద్ర, రిటైర్డ్ ఏసీపీ చంద్రమౌళి, ద్రోణంరాజు రవికుమార్, సిఎల్.నరసింహారావు, అన్నదానం సత్యనారాయణమూర్తి, పొన్నాడ సుబ్రహ్మణ్యప్రసాద్, రంగావజ్జల రాధాకృష్ణ, బిఎస్ఎస్ఎస్ ముషీరాబాద్ అధ్యక్షుడు శ్రీరామమూర్తి తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గణపతి హోమం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, లలితాపారాయణం, భక్తి సంగీత విభావరి ఉంటుందన్నారు.

# అగ్రికల్చర్, ఐటి రంగాలను దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపిన కెసిఆర్

## శేరిలింగంపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ


పార్టీలో చేరిన వారిని బిఆర్ఎస్ కండువాలతో ఆహ్వానిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ

సైబరాబాద్ ప్రతినిధి, నవంబరు 24 ప్రభాతవార్త : ఓవైపు అగ్రికల్చర్, మరోవైపు ఐటి రంగాన్ని సమాంతరంగా అభివృద్ధి చేసిన విలక్షణ ముఖ్యమంత్రి కెసిఆర్ అని బిఆర్ఎస్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగం, ఐటి రంగంలో నేడు తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పలు కాలనీలు, బస్తీలు, కుల సంఘాల సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి ఎన్నికల ప్రచారం చేపట్టారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని బాలక్రిష్ణ నగర్, రామారావు నగర్, పాపారాయుడు కాలనీ వాసులతో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులతో కలిసి అరెకపూడి గాంధీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. చందానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులతో స్థానిక కార్పొరేటర్ మంజులా రఘునాథ్‌రెడ్డి తో కలిసి ఆత్మీయ సమావేశంలో గాంధీ పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శేరిలింగంపల్లి సోమ వంశ సారా క్షత్రియ సంఘం సభ్యులతో బిఆర్ఎస్ అభ్యర్థి ఆత్మీయ సమావేశం నిర్వహించగా, అసెంబ్లీ ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు అరెకపూడి గాంధీకి అందజేస్తామంటూ తీర్మానం చేసి, తీర్మాణ ప్రతిని గాంధీకి అందజేశారు. హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్, యూత్ కాలనీలకు చెందిన కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు డివిజన్ అధ్యక్షుడు బాలింగ్ గౌతంగౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా, ఆరెకపూడి గాంధీ పార్టీలో చేరిన వారికి కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులు వ్యవసాయం లేదా వ్యవసాయేతర రంగాల్లో తమ ముద్రను చూపించే వారని, కానీ అటు వ్యవసాయ రంగాన్ని, ఇటు ఐటి రంగాన్ని ఒకేసారి దేశంలో మొదటి స్థానంలో నిలిపిన ఘతన కేవలం ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

## చాంద్రాయణగుట్ట నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన అక్బరుద్దీన్ ఓవైసీ ఆరవ సారి పోటీ


ఎంఐఎం - అక్బరుద్దీన్ ఓవైసీ


బిఆర్ఎస్ - ముప్పిడి సీతారాంరెడ్డి


కాంగ్రెస్ - బోయ నగేష్ (నరేష్)


బిఎస్‌పి - మూల రామ్‌చరణ్ దాస్

చార్మినార్, నవంబరు 24 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీ చాంద్రాయణ గుట్ట అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది.చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధులుగా ఏఐఎంఐఎం నుంచి అక బ్రరుద్దీన్ ఓవైసీ,బిజెపి అభ్యర్ధిగా కౌడీ మహేందర్,కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిగా బోయ నగేష్ (నరేష్),బిఆర్ఎస్ అభ్యర్థిగా ముపి ్పడి సీతారాంరెడ్డి,బిఎస్పీ అభ్యర్ధిగా మూల రామ్ చరణ్‌దాస్‌తో పాటు పలువురు బరిలో ఉన్నారు. పోలింగ్ గడువు సమీపిస్తుండటంతో చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో ఎంఐఎం,బిజెపి,కాంగ్రెస్,బిఆర్ఎస్,బిఎస్‌పి పార్టీల అభ్యర్ధులు తమ విజయం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గంలోని జంగమ్మెట్, రియాసత్‌నగర్, లలితాబాగ్, కంచన్‌బాగ్ ,బార్కస్, చాంద్రాయణగుట్ట, ఉప్పుగూడ డివిజన్లలో జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్దులు విజయం సాధించారు. నియోజకవర్గంలో 337815 మంది ఓటర్లు ఉండగా వారిలో 168945 మంది పురుషులు, 168838 మంది మహిళలు,32 మంది ఇతరులు ఉన్నారు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఎంఐఎం అభ్యర్ధిగా పోటీ చేసిన అక్బరుద్దీన్ ఓవైసీ తన సమీప బిజెపి అభ్యర్థి సయ్యద్ షెహజాదిపై 80264 మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఎంఐఎం అభ్యర్ధి అక్బరుద్దీన్ ఓవైసీకి 95341 ఓట్లు లభించగా,బిజెపి అభ్యర్ధి షెహజాది సయ్యద్‌కు 15078 ఓట్లు,బిఆర్ఎస్ అభ్యర్ధి ముప్పిడి సీతారాంరెడ్డికి 14227 ఓట్లు,కాంగ్రెస్ అభ్యర్ధి ఈసా బిన్ మిశ్రికు 13110 ఓట్లు లభించాయి.ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుల అసదుద్దీన్ ఓవైసీ సోదరుడైన అక్బరుద్దీన్ ఓవైసీ 1999 నుంచి 2018 ఎన్నికలు వరకు వరుసుగా ఐదు సార్లు చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాష్ట్ర శాసన సభ పక్ష నాయకులుగా కొనసాగిన అక్బరుద్దీన్ ఓవైసీ ఆరవ సారి ఏఐఎంఐఎం తరుపున బరిలో ఉన్నారు.కాగా బిజెపి మొదట సీనియర్ బిజెపి నాయకులు ఊరడి సత్యనారాయణ ముదిరాజ్‌ను చాంద్రాయణగుట్ట బిజెపి అభ్యర్థిగా ప్రకటించింది.అనారోగ్యం కారణంగా ఆయన పోటీ చేయ లేదు.2021 జిహెచ్ఎంసి ఎన్నికల్లో జంగమ్మెట్ డివిజన్ నుంచి బిజెపి అభ్యర్ధిగా పోటీ చేసిన సీనియర్ బిజెపి నాయకులు కౌడీ మహేందర్‌ను ఎన్నికల బరిలోకి పార్టీ అధిష్ఠానం దింపింది.పాతబస్తీ శివాజీనగర్ బిసి సామాజిక వర్గానికి చెందిన బోయ నగేష్ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్నారు.చాంద్రాయణగుట్ట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగిన బోయ నగేష్ 2021 జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఉప్పుగూడ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేశారు.ఇక బిఆర్ఎస్ విషయానికి వస్తే టిఆర్ఎస్ పార్టీ ఏర్పడి నప్పటి నుంచి పార్టీలో కొనసాగుతున ్న పాతబస్తీ కందికల్‌గేట్ ప్రాంతానికి చెందిన నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి ముప్పిడి సీతారాంరెడ్డి బిఆర్ఎస్ అభ్యర్ధిగా పోటీ చేస్తున్నారు.2014,2018 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన ముప్పిడి సీతారాంరెడ్డి 2023 ఎన్నికల్లో మూడవ సారి చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ తరుపున బరిలో ఉనా ్నరు.పాతబస్తీ సుల్తాన్‌షాహి ప్రాంతానికి చెందిన,తెలంగాణ అంబేద్కర్ సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మూల రాంచరణ్ దాస్ బిఎస్పీ పార్టీ అభ్యర్థిగా మొదటి సారి చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఇప్పటి వరకు ఆరు సార్లు ఏఐఎంఐఎం,రెండు సార్లు ఇండిపెండెంట్లు, (ఎంఐఎం బలమరిచిన) ఒక సారి ఎంబిటి పార్టీల అభ్యర్దులు గెలిచారు.ప్రస్తుత ఎమ్మెల్యే అక బ్రరుద్దీన్ ఓవైసీ ఐదు సార్లు,అమానుల్లాఖాన్ ఎంబిటి,ఎంఐఎం తరుపున ఒక్కొక్కసారి, ఇండిపెండెట్‌గా (ఎంఐఎం బలపరిచిన) రెండ్లుసార్లు గెలు పొందారు.ఎన్నికల ప్రచారానికి సమయం దగ్గర పడుతుండటంతో ఎంఐఎం, బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిఎస్‌పి పార్టీలు నియోజకవర్గంలో జోరుగా ఎన్నికల ప్రచారం చేయటంతో వాతావారణం వేడెక్కింది.అభ్యర్దులు తమ విజయం కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.కాగా ఎంఐఎంకు చాంద్రాయణగుట్ట నియోజకవర్గం ప్రతీ ఎన్నిక ల్లో కంచుకోటగా నిలుస్తున్నది. చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలో నుంచి 2018 వరకు ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన వారి వివరాలు పైన.

| | | |
|---|---|---|
| 2018 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 2014 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 2009 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 2004 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 1999 | అక్బరుద్దీన్ ఓవైసీ | ఏఐఎంఐఎం |
| 1994 | అమానుల్లాఖాన్ | ఎంబిటి |
| 1989 | అమానుల్లాఖాన్ | ఏఐఎంఐఎం |
| 1985 | అమానుల్లా ఖాన్ | ఇండిపెండెట్ |
| 1983 | అమానుల్లాఖాన్ | ఇండిపెండెట్ |
| 1978 | అమానుల్లాఖాన్ | ఇండిపెండెంట్ |

# దక్షిణభారత న్యాయవాదుల జెఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం-2023

చిక్కడపల్లి, నవంబరు 25 ప్రభాతవార్త: దక్షిణభారత న్యాయవాదుల జెఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం-2023 కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు జేఏసీ అధినేత, ప్రముఖ న్యాయవాది ఎస్.నాగేందర్ వివరించారు. శుక్రవారం చిక్కడపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. 26న నగరంలోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీనియర్ న్యాయవాది, రచయిత డాక్టర్ హెచ్‌సి.ఉపాధ్యాయ్, సీనియర్ న్యాయవాదులు గుర్రం సత్యనారాయణ యాదవ్, సి.మల్లేశ్వరరావు, డబ్ల్యుబి.శ్రీనివాస్, హైకోర్టు బార్‌కౌన్సిల్ పూర్వ ప్రధాన కార్యదర్శి టి.కె.శ్రీధర్, తెలంగాణ హైకోర్టు ప్రభుత్వ ప్లీడర్ సాయి చక్రవర్తి, పూర్వ గవర్నమెంట్ ప్లీడర్ కె.బాలకృష్ణ పాల్గొంటారన్నారు.


వృద్ధురాలికి పోస్టల్ బ్యాలెట్‌ను అందచేస్తున్న అధికారులు

## ఇంటి వద్దకే ఓటు.. ఆనందంలో వయో వృద్ధులు

**పాపన్నపేట, నవంబరు 24, ప్రభాతవార్త:** మండలంలోని దివ్యాంగులు, 80ఏండ్లు నిండి నడవలేని స్థితిలో ఉన్న వయో వృద్ధులకు ఎన్నికల అధికారులు ఇంటి వద్దనే ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా అధికారులు అవకాశం కల్పించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 73 మంది ధరఖాస్తు చేసుకున్నట్లు ఏఆర్ఓ లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు. ధరఖాస్తు చేసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి పోలీసు బందో బస్తు మధ్య, వీడియో నిఘా నీడలో ఓటు వేసినట్లు పేర్కొన్నారు. 73 మంది ధరఖాస్తు చేసుకోగా 69 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు.

## ఘనంగా ఇండియన్ కాన్స్టిట్యూషన్ దినోత్సవం


జెఎన్టీయూ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

**చౌటకూరు, నవంబరు 24, ప్రభాతవార్త:** మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలోని జెఎన్టీయూ కళాశాలలో శుక్రవారం ఇండియన్ కాన్స్టిట్యూషన్ దినోత్సవంను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కాన్స్టిట్యూషన్ దినోత్సవంను పురస్కరించుకుని కళాశాలలో లీగల్ అవేర్‌నెస్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లీగల్ సెల్ అథారిటీ, సీనియర్ న్యాయమూర్తి హనుమంతరావు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అందుకోవాలని, క్రమ శిక్షణతో రోజులు గడిపితే ఉన్నత శిఖరాలకు చేరుకోవడం తథ్యమన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పొంది ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జి నరసింహ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా



మండల సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఇంచార్జి ఎంపిడిఓ లక్ష్మీకాంత్‌రెడ్డి

**పాపన్నపేట, నవంబరు 24, ప్రభాతవార్త:** ఎంపిపి అధ్యక్షురాలు చందన ప్రశాంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన మండల సాధారణ సర్వసభ్య సమావేశం కోరం లేక వాయిదా వేయాల్సిన వచ్చింది. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు ఎంపిపి అధ్యక్షురాలు చందన ప్రశాంత్‌రెడ్డి, పాపన్నపేట, అర్కెల ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, మౌనిక రాజుతో పాటు మల్లంపేట సర్పంచ్ బాపురెడ్డిలు హాజరయ్యారు. సమావేశానికి మండల సభ్యులు ఎంతకూ హాజరుకాకపోవడంతో ఇంచార్జి ఎంపిడిఓ లక్ష్మీకాంత్‌రెడ్డి సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. మళ్లీ సమావేశంఎప్పుడు నిర్వహించేది సభ్యులు సమాచారం అందిస్తామన్నారు.

## ముస్లాపూర్‌లో బేటి బచావో బేటి పడావో


ముస్లాపూర్‌లో ఆడపిల్లలకు చదివిద్దాం రక్షిద్దాం కార్యక్రమంలో మాట్లాడుతున్న రమేష్

**అల్లాదుర్గం, నవంబరు 24, ప్రభాతవార్త:** మండలంలోని ముస్లాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బేటీ పడావో బేటీ బచావో కార్యక్రమాన్ని నిర్వహించారు. మెదక్ మిషన్ శక్తి మహిళా సాధికారత కేంద్రం నుంచి మహిళాభ్రుద్ది శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా జండర్ స్పెషలిస్ట్ కవిత నాగమణి, రమేష్ ఎఫ్‌సిఎల్‌ల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలపై, బాలికలపై జరిగే అత్యాచారాలు, హింస, గృహ హింస, వరకట్న వేధింపులు, అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు గురించి బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో అధికారులు వివరించారు. అత్యవసర సమయంలో బాలికలు, మహిళలు 181, 1098, 100 టోల్ ఫ్రీ నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డికి గిరిజనుల సత్తా చూపుతాం

**విలేఖరులతో బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్ శంకర్ నాయక్**


విలేఖరులతో మాట్లాడుతున్న బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్ శంకర్ నాయక్

**జహీరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** ఇటీవల జిల్లాలోని నారాయణఖేడ్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి గిరిజనుల ఆరాధ్యదైవం అయిన సేవాలాల్ మహారాజ్‌ను అవమానించేలా ప్రసంగించడం పట్ల బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్ శంకర్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలో హోటల్ అతిథిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సజ్జారావుపేట తండా, బిఎస్ఎన్ఎల్ డైరెక్టర్ శంకర్ నాయక్ గిరిజన నాయకులతో కలిసి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి గిరిజనుల పట్ల అహంకారపూరితంగా మాట్లాడారని విరుచుపడ్డారు. గిరిజనుల సత్తా ఏమిటో ఎన్నికల్లో రుచి చూపిస్తామని హెచ్చరించారు. బిఆర్ఎస్ హయాంలోనే తండాలు అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. సమావేశంలో మిర్జంపల్లి సర్పంచ్ గోపాల్, నాయకులు సంజు కుమార్, కీరు, నరేష్, పాండు పాల్గొన్నారు.

# సరఫ్‌పల్లిలో నిరుద్యోగ యువ గర్జన

**26న జోగిపేటకు రాహుల్ గాంధీ రాక**
**మాజీ డిప్యూటీ సిఎం దామోదర రాజనర్సింహ**



సరఫ్‌పల్లిలో తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ యువ గర్జనలో మాట్లాడుతున్న వక్తలు

**చౌటకూరు, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే కొలువులు వస్తాయని ఆశపడ్డ యువతకు, తల్లిదండ్రులకు బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ డిప్యూటీ సిఎం దామోదర రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని సరఫ్‌పల్లిలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ యువ గర్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ పిఆర్‌సి నివేదిక ప్రకారం 1లక్ష 92వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందన్న భయంతోనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉదోనయగాలను భర్తీ చేయడం లేదని దుయ్యబట్టారు. ఉద్యోగాలు కల్పిస్తే అందించే డబ్బులను కాళేశ్వరం నిర్మాణానికి మళ్లించారని, 5లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరంలో కమీషన్‌ల పేరుతో అవినీతికి పాలకులు పాల్పడ్డారని దుయ్యబట్టారు. అందరికి సన్నబియ్యం అంటారు కాని రేషన్‌కార్డులు మాత్రం మంజూరు చేయరని విచారం వ్యక్తం చేశారు. 2016 నుంచి 2023 వరకు జరిగిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల్లో 18 మార్లు పేపర్లు లీక్ అయ్యాయన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆంధ్ర కాంట్రాక్టుల చేతుల్లో నలిగిపోతోందని విమర్శించారు. రాష్ట్రంలో 6వేల పాఠశాలలు మూతపడ్డాయని, విద్యారం గంలో రాష్ట్రం తిరోగమనం పొందిందని విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో అన్ని రంగాలకు సమ ప్రాదాన్యత ఇచ్చి అభివృద్ధి చేసిందన్నారు. యువతకు 50 శాతం రిజర్వేషన్ కావాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా పోరాటం చేస్తామన్నారు. ఈ నెల 26 తారీఖున జోగిపేటలో కాంగ్రెస్ నిర్వహించే సభకు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ హాజరవుతున్నారన్నారు. సభను విజయవంతం చేసేందుకు యువకులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో సభకు తరలిరావాలని దామోదర్ రాజనర్సింహ వినతి చేశారు.

# పల్లాకు పదవులు, కబ్జాలే తెలుసు..ప్రజల బాగోగులు తెలువది

**తపాస్‌పల్లి రిజర్వాయర్ నీళ్లు సిద్దిపేటకు వద్దన్నందుకు నాపై కక్ష**
**విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

**చేర్యాల,నవంబర్ 24, ప్రభాతవార్త :** స్థానికేతరుడు నియోజకవర్గానికి వచ్చాడంటే దోచుకోవడానికే వచ్చాడని ప్రజలకు ఆ విషయం తెలుసని ఈ ఎన్నికల్లో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చేర్యాల పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అవకాశం ఇస్తే నేనే వినియోగించుకోలేదని పార్టీలు మారానని నాపై అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేస్తున్న సమైక్యవాధి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఏం తెలుసని తెలంగాణ ఉద్యమంలో తను ఎక్కడ పాల్గొని ఉద్యమం చేశాడో చెప్పాలని ప్రతాప్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆనాడు తపాస్‌పల్లి రిజర్వాయర్ నీళ్ళు సిద్దిపేటకు తరలించాలని హరీష్‌రావు అడిగితే ఇవ్వనందుకు తనపై కక్ష సాధించి పార్టీ నుండి తొలగించారన్నారు. అవినీతికి పాల్పడింది నువ్వా, నేనా ఆధారాలతో నిరూపించాలని, తల్లి,తండ్రులు లేని బీదకుటుంబాలను చూసి అక్రమంగా భూకబ్జాలు చేశావన్నారు. పల్లా అనే వ్యక్తికి పదవులు, కబ్జాలే కావాలి తప్పా ప్రజల బాగోగులు తెలువదన్నారు. ఎమ్మెల్సీగా ఉండి ఇప్పటి వరకు నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశావే చెప్పాలన్నారు. ప్రస్తుత జనగామ ఎమ్మెల్యేగా ఉన్నా ముత్తిరెడ్డిని ప్రచారంలో నీవెంట ఎందుకు తిప్పుకోవడం లేదన్నారు. అబద్దాలు చెప్పి ప్రజల్లోకి రావాలని చూస్తున్నాడని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను భయబ్రాంతులకు గురి చేస్తున్నాడన్నారు. డబ్బు సంచులతో ఇండ్లలోకి చొరబడుతున్నాడని అయిన ప్రజలు తనను నమ్మరని డబ్బు,అహంకారానికి ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారన్నారు. ఎమ్మెల్సీగా పదవి ఉన్నా ఈ ప్రాంతానికి ఏం చేయని పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇవ్వాల ఏం చేస్తానని వస్తున్నావని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అవినీతి లేని పాలన సాగుతుందన్నారు. పల్లాను నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. దమ్ముంటే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా నియోజకర్గంలో తిరగాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాజలింగం, జడ్పీఫ్లోర్ లీడర్ గిరికొండల్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసి కొమ్మూనరసింగరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఉడుముల భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భీమ లక్ష్మణ్, రాగుల శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు చెవిటి లింగం, ముస్త్యాల తార యాదగిరి, సందుల సురేష్ నాయకులు రామగళ్ళ పరమేశ్వర్, పూర్మ ఆగంరెడ్డి, దాసరి కళావతి, దాసరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిఎన్‌జివో నాయకులు

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు కృషి

**టిఎన్‌జివో సంఘం ప్రధానకార్యాదర్శి జగదీశ్వర్**

**సంగారెడ్డి మున్సిపాలిటి నవంబరు 24,ప్రభాతవార్త:** టిఎన్‌జీవో సంగారెడ్డిజిల్లా నూతన కార్యవర్గ సమావేశం శుక్రవారం సంగారెడ్డిలో జిల్లా అధ్యక్షులు ఎం.డి.జావిద్‌అలి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం.జగదీశ్వర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లా దుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు తాము సంఘం తరపున కృషి చేస్తామని,సమస్యల పరిష్కాం కొరకు ముందు ఉంటామని అన్నారు. ఉద్యోగులందరు పోస్టల్ బ్యాలట్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో టిఎన్‌జివో జిల్లా అధ్యక్షులు జావిద్‌అలి,జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు కాసిని శ్రీకాంత్, వెంక టరెడ్డి, కార్యదర్శి వి.రవి, కోశాదికారి శ్రీనివాస్, అన్ని తాలుకాల అధ్యక్ష, కార్యాద ర్శులు, కార్యవర్గ సభ్యులు,ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాగజ్ మద్దూర్ పాఠశాలలో మాక్ పోలింగ్


మాక్ పోలింగ్‌లో ఓటువేయడానికి బారులు తీరిన విద్యార్థులు

**నర్సాపూర్, నవంబర్ 24, ప్రభాతవార్త:** జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల అధ్వర్యంలో మాక్ పోలింగ్ జరిగింది.ఎన్నికల ప్రక్రియలో బాగంగా రిటర్నిం గ్ అధికారిగా వ్యవహరించిన కీర్తన అభ్యర్థులు మైత్రీ ,సిద్ధార్థ ల నుండి నామినేషన్ లను స్వీకరించారు.అనంతరం పోటాపోటీగా జరిగిన ఎన్నికల్లో సిద్ధార్థ గెలుపొందినట్లు రిటర్నింగ్ అధికారి కీర్తన ప్రకటించారు. ఈ మాక్ పోలింగ్‌లో ప్రిసైడింగ్ అధికారిగా సంగీత, సహాయ ప్రిసైడింగ్ అధికారిగా లక్ష్మినర్సింహ్మాగౌడ్ లు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ అధికారులుగా హరిప్రియ, గౌతమ్,మల్లిఖార్జున్‌లు వ్యవహరించారు.అంతేగాక భూత్ లేవల్ అధికారిగా విజయ, సహాయకురాలిగా వాణిశ్రీ, పోల్ చిట్టిల పంపిణీతో పాటు వోటర్ల గుర్తింపులో చురుకుగా పని చేశారు.కాగా పోలింగ్ ఎజెంట్‌లుగా రిషిరాజ్, శ్రీరామ్, ధనుష్‌లు వ్యవహరించారు.ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాజియా తబుస్సుమ్ మాట్లాడుతూప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటింగ్ అత్యంత ముఖ్యమైనదని అన్నారు. ఉపాధ్యాయులు డాక్టర్ సూర్యప్రకాష్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకునేల విద్యార్థులు కూడ తమ ఇళ్లల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని సూచించారు.మరోఉపాధ్యాయయు లు శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటువేసే విదానంపైప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులందరికి బహుమతులను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు డాక్టర్ సూర్యప్రకాష్‌రావు,శ్రీనివాస్, షరీఫ్, మహేం దర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, కవిత, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## బుల్కాపూర్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

**శంకర్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఎన్నికల ప్రచారాన్ని చేపట్టింది. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని బుల్కాపూర్‌లో నాయకుడు కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వారు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. స్వచ్ఛందంగా కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తామని చెబుతున్నారని నాయకులు తెలిపారు. బిఆర్ఎస్, బిజెపిల మోసపూరిత వాగ్దానాలు నమ్మి ఓట్లు వేయవద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం వస్తుందని అన్నారు.


విలేకరులలో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి తదితరులు

## ఆరు గ్యారంటీ పథకాలు పక్కగా అమలు చేస్తాం

**విలేకరులతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి**

**కొడిపల్లి, నవంబర్ 24.ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆవుల రాజిరెడ్డి తెలిపారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,సోమన్నగారి రవిందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు చిలుముల సుహాసినిరెడ్డిలతో కలిసి ఆవుల రాజిరెడ్డి స్థానిక విలేకరులతో మాట్లాడారు. సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయమన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పాలనలోసిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి అమలుచేయలేదని విమర్శించారు. అంతేగాక రుణమాఫీ, డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇంతవరకు ఎవ్వరికి ఇవ్వలేదన్నారు. దీంతో బ్రజలకు బిఆర్ఎస్ పార్టీ పై నమ్మకం పోయిందన్నారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. రైతులకు గిట్టుబాటు దరతో పాటు 500 రూపాయిలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు పెత్తనం చెలాయిస్తు భూకబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ భూకబ్జాలను అరికట్టలేక పోయారని ఆయన విమర్శించారు. డిసిసి అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,రాష్ట్ర నాయకురాలు సుహాసినిరెడ్డి,సోమన్నగారి రవిందర్‌రెడ్డి, నాయకులు శైషసాయిరెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి టిఎం కాలేఖ్, సిపిఐ జిల్లా నాయకులు రాజాగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేషం, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్,మాజిసర్పంచ్ అశోక్, రాధాకృష్ణాగౌడ్, ఉదయ్‌కుమార్,శ్రీశైలంయాదవ్ ,మల్లేష్‌యాదవ్,ఉప సర్పంచ్‌ల మండలఫోరం అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్,నాయకులురశీద్, ఖదీర్ ,మండల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : డిడబ్ల్యువో బ్రహ్మాజీ

**నర్సాపూర్, నవంబర్ 24.ప్రభాతవార్త:** యువతీ యువకులందరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని డిడబ్ల్యువో బ్రహ్మాజీ పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట ప్రభుత్వ పాఠశాలలో, నర్సాపూర్ లోని ఎల్లంకీ డిగ్రీ కళాశాలలో జిల్లా కకలెక్టర్ ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమం డిడబ్ల్యు వో బ్రహ్మాజీ,నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపివో హేమాబార్గవి,ఏరేస్ స్వచ్ఛంద సంస్ద సెక్రటరీ సునీత రాకేశ్ ల అధ్వర్యంలో విధ్యార్థులకు స్విప్ ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిదంగా మద్యం, డబ్బులు, ఇతర ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా ఓటు వేయాలని సూచించారు. ఈ మేరకు మెదక్ జిల్లాలో 100 శాతం ఓటు నమోదు చేసి మొదటి స్థానంలో నిలపాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఎల్లంకీ కళాశాల ప్రిన్సిపాల్, లెక్చరర్‌లు, ఐసిడిఎస్ సూపర్ వైజర్‌లు తదితరులు పాల్గొన్నారు.


నర్సాపూర్‌లో ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తున్న డిడబ్ల్యువో బ్రహ్మాజీ తదితరులు



విలేఖరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## అందరి సహకారంతోనే సిఎం ఆశీర్వాద సభ జయవంతం

**విలేఖరులతో బిఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు**

**జహీరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలో గురువారం నిర్వహించి ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. గురువారం జహీరాబాద్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్‌రావులు హాజరు కాగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారన్నారు. శుక్రవారం పట్టణంలోపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లతో కలిసి మాట్లాడుతూ ఆశీర్వాద సభకు జనం పెద్ద సంఖ్యలో తరలిరావడంతో సిఎం కేసిఆర్ సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. చెరుకు రైతులకు బకాయి బిల్లులు చెల్లించడం ప్రారంభం అయిందన్నారు. సభ విజయవంతానికి కృషి చేసిన పార్టీ నాయకులకు మాణిక్‌రావు అభినందించారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప,, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, రైల్వే బోర్డు సభ్యులు షేక్ ఫరీద్, సొసైటీ చైర్మన్ మచ్చేందర్, నాయకులు మోయిజ్, ఇజ్రాయిల్ బాబి, బండి మోహన్, యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

## కేతకి ఆలయంలో కార్తీక మాస పూజలు


కేతకి ఆలయంలో కార్తీక మాస పూజల్లో పాల్గొన్న భక్తులు

**ఝరాసంగం, నవంబరు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆలయంలో జంగమ పూజారులు వేద మంత్రాలు వల్లిస్తూ నిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆలయంలో స్వామి వారికి అభిషేకం, ఆలయ ఆవరణలోని అమృతగుండంకు పూజ, గోపూజ, అన్నపూజ,ఆకుల పూజ, అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు ఆలయ అర్చకులకు దీపాలను దానాలుగా ఇస్తున్నారు. ఆలయ పరిసరాలు దీపాలతో దగదగ మంటు మెరుస్తున్నాయి.

## ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఎన్నిక


సమావేశంలో నాలుగు మండలాల ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు

**చేర్యాల,నవంబర్ 24, ప్రభాతవార్త** చేర్యాల, మద్దూరు, కొమురవెళ్ళి, దూళ్మిట్ట మండలాల ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు గురువారం సమావేశం ఏర్పాటు చేసుకుని సమస్యలపై చర్చించుకుని నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మొహమ్మద్ సలీం పాషా, ప్రధాన కార్యదర్శి బిజ్జరాము, కోశాధికారిగా జిల్లా వెంకటేశం, ఉపాధ్యక్షులు ఆలేటి రవి, కొయ్యాడ సంజీవులు, సంయుక్త కార్యదర్శిలు యేల శ్రీనివాస్, మధు, కార్యవర్గ సభ్యులు నవజీవన్, జీడికంటి సుధాకర్, తాడెం వెంకటస్వామి, సాముల పల్లిరాజు, దువ్వల మల్లేష్, సలహాదారులు ఆడెపు మధులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కమిటి అధ్యక్షుడు సలీం మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.

## ఏపీజీవీబీ చిట్టాపూర్ బ్రాంచ్‌లో 20లక్షల రూపాయల బీమా అందజేత


ఏపీజీవీబీ చిట్టాపూర్ బ్రాంచ్‌లో వెయ్యి రూపాయలతో ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్‌తో రూ.20 లక్షల చెక్కును కుటుంబ సభ్యులకు అందిస్తున్న దృశ్యం

**దుబ్బాక, నవంబర్ 24 ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ఏపీజీవీబీ చిట్టాపూర్ బ్రాంచ్ శాఖ నుంచి రూ,1000 ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్‌తో రూ.20 లక్షలు ప్రమాదవశాత్తు మరణించిన వారి నామిని అయిన కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. మొత్తం ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ వారు బ్రాంచ్లో ఒక్కొక్కరికి 20 లక్షలు చొప్పున మొత్తం ఐదుగురికి కోటి రూపాయలు చిట్టాపూర్ బ్రాంచ్‌కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ జనరల్ మేనేజర్ ఉదయ్, సీనియర్ మేనేజర్ ఆపరేషన్ కత్తి శ్రీనివాస్, ఎస్బిఐ జనరల్ ఆర్ఎస్ఎమ్ సురేందర్, ఎస్బిఐ జనరల్ సిఎస్ఎం జిలాని మోతే సర్పంచ్, బ్యాంక్ స్టాఫ్, బ్యాంకు మిత్రులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయి : ఎమ్మెల్యే ఆనంద్

**మర్పల్లి నవంబర్ 24 ప్రభాతవార్త:** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని వికారాబాద్ ఎమ్మెల్యే డా.మెతుకు ఆనంద్ అన్నారు మర్పల్లి మండలంలోని పంచ లింగాల్ గ్రామంలో శుక్రవారం ఆయన ఎనికల ప్రచారం నిర్వహించారు. ప్రజల అబివృద్ది కోసం దేశంలో ఎక్కడ లేనివిదంగా ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మీఆర్ఎస్ ప్రభుత్వానికిదక్కుతుందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాకముందు గత పది సంవత్సరాలక్రితం ప్రజల జీవన విదానం ఎలా ఉండేదని మంచినీరు,విద్యుత్,సంక్షేమ పథకాలు ఉండేవి ప్రస్తుతం ఉలా ఉన్నాయని వాటిపై చర్చ జరుగాలని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ అన్నారు.